# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 251 (కాంప్లిమెంటరీ కాపీ) 31-5 - 2024 పేజీలు : 12

Digital Edition




# జయ జయహే తెలంగాణ

- రాష్ట్ర గీతంగా ఖరారు..రెండు వెర్షన్లలో రూపకల్పన
- ఒకటి 13.30 నిమిషాలు
-మరొకటి 2.30 నిమిషాల నిడివి

- వాహనాల రిజిస్ట్రేషన్ టీజీగా మార్పు
- తెలంగాణ తల్లి, లోగోపై ఏ నిర్ణయం తీసుకోలేదు
- రెండింటిపై అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం

:పార్టీలు, ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్:'జయ జయహే తెలంగాణ' గేయం ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర గీతంగా ఖరారైంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన గీతాన్ని 13.30 నిమిషాల నిడివితో ఒకటి, 2.30 నిమిషాల నిడివితో మరొకటిని రెండు వెర్షన్లలో రూపొందించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణించనున్నారు. వివరాలు 2లో



## లోగోలు కాదు..
# బతుకులు మార్చండి!

చార్మినార్ తొలగింపు హైదరాబాదీలను అవమానించడమే

కాకతీయ కళాతోరణం తొలగిస్తే వరంగల్ చరిత్రను అగౌరవపర్చినట్లే

మూర?పు నిర్ణయాలు మానుకోండి రాజముద్ర మార్పు వద్దు.. లేదంటే

రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతాం చార్మినార్ వద్ద మీడియాతో కేటీఆర్

హైదరాబాద్ సిటీ/చాంద్రాయణగుట్ట, మే 30:

రాష్ట్ర రాజముద్ర నుంచి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించాలనుకోవడం మూర?పు నిర్ణయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ వారసత్వ సంపద, సంస్కృతికి చార్మినార్, కాకతీయ కళాతోరణాలు ప్రతీకలని చెప్పారు.

వివరాలు 2లో




- మంచిర్యాల జిల్లా భీమారంలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రత
-ఈ ఏడాది ఇదే అత్యధికం
- 6 జిల్లాల్లో 46 డిగ్రీలకు, 14 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైనే నమోదు

హైదరాబాద్:

భానుడు భగభగ మండిపోతున్నాడు. రోహిణి కార్తెలో ఎండలు రోళ్లు పగిలేలా కొడతాయనే నానుడిని నిజం చేస్తున్నాడు. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 47 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా భీమారంలో అత్యధికంగా 47.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. వివరాలు 2లో

## జయ జయహే తెలంగాణ

- రాష్ట్ర గీతంగా ఖరారు..రెండు వెర్షన్లలో రూపకల్పన
- ఒకటి 13.30 నిమిషాలు
-మరొకటి 2.30 నిమిషాల నిడివి
- వాహనాల రిజిస్ట్రేషన్ టీజీగా మార్పు
- తెలంగాణ తల్లి, లోగోపై ఏ నిర్ణయం తీసుకోలేదు
- రెండింటిపై అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం :పార్టీలు, ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- హైదరాబాద్

'జయ జయహే తెలంగాణ' గేయం ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర గీతంగా ఖరారైంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన గీతాన్ని 13.30 నిమిషాల నిడివితో ఒకటి, 2.30 నిమిషాల నిడివితో మరొకటిని రెండు వెర్షన్లలో రూపొందించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణించనున్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో పార్టీలు, ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ గేయంలో చేపట్టిన మార్పులు తదితర అంశాలపై ఈ సందర్భంగా సీఎం వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా ఆమోదించినట్లు వారికి వివరించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలూ కూర్చారని తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందనీ, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్‌ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలను ఈ మేరకు టీజీగా మార్పు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించామని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందాయనీ, అవి ఇంకా చర్చల దశలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి తుది నిర్ణయమేది జరగలేదనీ, వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్టు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీవాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రిజానా రెడ్డి ప్రొఫెసర్ కోదండరాం తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

సమావేశంలో పలు సూచనలు

ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఓ మాజీ మంత్రితో పాటు సీపీఐ, సీపీఐ(ఎం)



నేతలు పలు సూచనలు చేసినట్టు తెలిసింది. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యంత కీలకమైన విభజన హామీలపై చర్చ జరగాలని పలువురు సూచించినట్టు సమాచారం.

గత పదేండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.. తెలంగాణ అనే పదం తెలంగాణ సాయుధ పోరాటం నుంచే బహు ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో రాష్ట్ర గీతంలో ఆ పోరాట యోధుల ప్రస్తావన ఉండాలంటూ పలువురు సూచించారు. గేయంలో తామెలాంటి మార్పులు చేయలేదనీ, గేయ రచయిత సూచనల మేరకే జరిగిందని వారికి సీఎం ఈ సందర్భంగా వివరించినట్టు సమాచారం.

ఘనంగా నిర్వహించడాన్ని ఆహ్వానిస్తున్నాం: కోదండరామ్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరపాలన్న నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. సీఎంతో సమావేశం అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల్లో ఉద్యమకారులకు తొలిసారి భాగస్వామ్యం కల్పించడం గొప్ప విషయమన్నారు. చిహ్నంపై గత ప్రభుత్వం ఒక చర్చ సమావేశం పెట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. ప్రజల జీవనం చిహ్నంలో ప్రతిబింబించాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధించిన అంశాలు కూడా ఉండాలనే అభిప్రాయం వచ్చినట్టు తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలకు రండికేసీఆర్‌కు సీఎం రేవంత్ లేఖ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు రావాలని ఆహ్వానిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం లేఖ రాశారు. ఆహ్వానాన్ని స్వయంగా కేసీఆర్‌కు అందించాలంటూ ప్రభుత్వ సలహాదారు ప్రొటోకాల్ ఇన్‌చార్జి హర్కర వేణుగోపాల్, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు ఆయన సూచించారు.

## రోళ్లు పగిలేలా ఎండలు

- మంచిర్యాల జిల్లా భీమారంలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రత
-ఈ ఏడాది ఇదే అత్యధికం
- 6 జిల్లాల్లో 46 డిగ్రీలకు, 14 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైనే నమోదు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

భానుడు భగభగ మండిపోతున్నాడు. రోహిణి కార్తెలో ఎండలు రోళ్లు పగిలేలా కొడతాయనే నానుడిని నిజం చేస్తున్నాడు. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 47 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా భీమారంలో అత్యధికంగా 47.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాది ఇదే అత్యధికం. రాష్ట్రంలో 14 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, కొమ్రంభీమ్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల 46 డిగ్రీలకుపైనే టెంపరేచర్ ఉంది. నల్లగొండ, ములుగు, కరీంనగర్, జగిత్యాల, సూర్యాపేట, యాద్రాద్రి

భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఎండ కొట్టింది. ఈ మేరకు ఆయా జిల్లాలు రెడ్ అలర్ట్ జాబితాలో చేరాయి. పలుచోట్ల వడగాల్పులు కూడా వీచాయి. ఉక్కపోత తీవ్రంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ పలుచోట్ల పగటిపూట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటాయి. శుక్రవారం కూడా రాష్ట్రంలో పలు జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో వచ్చే రెండు రోజులు వాతావరణం పొడిగా ఉంటుందనీ, అక్కడక్కడా తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వాన పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. జూన్ 1, 2 తేదీల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు (టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం) (డిగ్రీలలో)
భీమారం(మంచిర్యాల) 47.2 గరిమెళ్లపాడు(భద్రాద్రి కొత్తగూడెం) 47.1
సుజాతానగర్(భద్రాద్రి కొత్తగూడెం) 46.8
కొత్తగూడెం(భద్రాద్రి కొత్తగూడెం) 46.8
కమాన్‌పూర్(పెద్దపల్లి) 46.7
కుంచవెల్లి(కొమ్రంభీమ్ అసిఫాబాద్) 46.6
పమ్మి(ఖమ్మం) 46.5
కాగజ్‌నగర్(కొమ్రంభీమ్ అసిఫాబాద్) 46.5
ఏడూళ్ల బయ్యారం(భద్రాద్రి కొత్తగూడెం) 46.4
ముత్తారం(పెద్దపల్లి) 46.4

## ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి
ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్:

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. జూన్ 2న సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు రెండు గంటల పాటు ట్యాంక్‌బండ్ వద్ద అవతరణ వేడుకలను ఉత్సవంలా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు బ్యాండ్‌తో కార్నివాల్, జయజయహే తెలంగాణ అనే రాష్ట్ర గీతంతో కూడిన ఫ్లాగ్‌వాక్, రాష్ట్రంలోని సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని తెలిపే వివిధ జానపద, గిరిజన కళారూపాలు, ప్రదర్శనలు మొదలుకుని బాణాసంచాలు కాల్చి కార్యక్రమానికి ముగింపు పలికే వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సందర్శకుల కోసం ఫుడ్ కోర్ట్ లు, షాపింగ్ స్టాల్స్, గేమింగ్ జోన్లు ఏర్పాటు చేసి అక్కడికి వచ్చే వారికి ఇబ్బందులు కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం సజావుగా, ప్రభావవంతంగా జరిగేలా ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించడం ద్వారా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సీఎస్ ఆదేశించారు. పార్కింగ్, బందోబస్తుకు తగిన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీలు దానకిషోర్, శ్రీనివాస్‌రాజు, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్‌రావు, టీఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ అమ్రపాలి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## లోగోలు కాదు.. బతుకులు మార్చండి!

చార్మినార్ తొలగింపు హైదరాబాదీలను అవమానించడమే
కాకతీయ కళాతోరణం తొలగిస్తే వరంగల్ చరిత్రను అగౌరవపర్చినట్లే
మూర?పు నిర్ణయాలు మానుకోండి రాజముద్ర మార్పు వద్దు.. లేదంటే
రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతాం చార్మినార్ వద్ద మీడియాతో కేటీఆర్

హైదరాబాద్ సిటీ/చాంద్రాయణగుట్ట, మే 30:

రాష్ట్ర రాజముద్ర నుంచి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించాలనుకోవడం మూర?పు నిర్ణయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ వారసత్వ సంపద, సంస్కృతికి చార్మినార్, కాకతీయ కళాతోరణాలు ప్రతీకలని చెప్పారు. చార్మినార్‌ను తొలగించడమంటే హైదరాబాదీలను అవమానించడమేనని, కాకతీయ కళాతోరణం తీసేయడమంటే వరంగల్ చరిత్రను అగౌరవపర్చినట్లేనని తెలిపారు. 'లోగోలు కాదు.. ప్రజల బతుకులు మార్చాలి. జనం ఎన్నుకున్నదే అందుకనే విషయాన్ని పాలకులు గుర్తించాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు. రాజముద్ర మార్పు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో గురువారం పార్టీ ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటి గోపీనాథ్ తదితరులతో కలిసి ఆయన చార్మినార్‌ను సందర్శించారు.

త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు పండగ వాతావరణంలో జరగాలన్నారు. పదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని గుర్తించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు పేరు రాకూడదని, ఆయన పేరు వినిపించకూడదన్న రాజకీయ కక్షతో మూర?పు నిర్ణయాలు తీసుకుంటోందని ధ్వజమెత్తారు. 'ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చండి. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నించండి. మూర?పు నిర్ణయాలు మానుకోండి' అని హితవు పలికారు. రాజముద్రలో చార్మినార్, కళాతోరణాలను తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు 400 ఏళ్లు పూర్తయినప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా ఉత్సవాలు నిర్వహించిందని, ఇప్పుడు హైదరాబాద్ ప్రతీక లేకుండా చేయాలనే ఆలోచన ఎందుకు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.



రేవంత్‌కు చరిత్ర తెలియదు..

రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ బాసులకు తలూపడం మినహా.. సీఎంకు హైదరాబాద్ చరిత్ర, సంస్కృతి తెలియదని ఎద్దేవా చేశారు. అమరవీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టడం వల్ల అమరుల తల్లిదండ్రులు సంతోషించరన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని, వేలాది మంది తెలంగాణ బిడ్డలను బలి తీసుకుందని ఆరోపించారు. కాకతీయుల వైభవాన్ని గుర్తించిన ఎన్టీఆర్ ట్యాంక్‌బండ్‌పై కాకతీయ కళాతోరణాన్ని పెట్టించారని గుర్తు చేశారు. రాజముద్ర మార్పుపై సర్కారు నిర్ణయం మార్చుకోకపోతే నిరసనలు చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు.

# బీర్లకొరత వెనుక..




కార్మికుల కడుపుకోత%ొ%రోడ్డున పడిన 1,402 మంది కార్మికులు
- ఉత్పత్తి తగ్గించేలా సర్కారు చర్యలు కంపెనీలకు రూ.1,265 కోట్ల బకాయిలు
- ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతి
- ఉద్యోగావకాశాలు కోల్పోనున్న స్థానికులు

రాష్ట్రంలో బీర్ల కృత్రిమ కొరతను సృష్టించి ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతులిచ్చేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతున్నదనే వార్తలు వినిపిస్తున్నాయి. వారం రోజులుగా ప్రభుత్వ చర్యలు అందుకు బలం చేకూరుస్తున్నాయి. తమ సర్కార్ ఎలాంటి కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతివ్వలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించిన రెండు రోజులకే మధ్యప్రదేశ్‌కు చెందిన సోమ డిస్టలరీస్‌తో పాటు మరో రెండు కంపెనీలు అనుమతి పొందాయి. సర్కార్ చర్యల వల్ల రాష్ట్రంలోని బీర్ల కంపెనీల్లో ఉత్పత్తి లేకపోవడంతో యాజమాన్యాలు కార్మికులను పని నుంచి తొలగిస్తున్నాయి. నాలుగు నెలల్లో 1,400 మంది కార్మికులు ఈ రకంగా రోడ్డున పడ్డారు. ఇది బీరు తాగే వారి గురించిన కథనం కాదు. బీరు కంపెనీల్లో ఉపాధి కోల్పోయి రోడ్డెక్కిన కార్మికుల కడుపు కోతకు సంబంధించిన వేలాది కుటుంబాల బాధ.

నవతెలంగాణ బ్యూరో %-% హైదరాబాద్

ఏ అంశంలోనైనా డిమాండ్, సరఫరా మధ్య సమతూకం లేకుంటే అయితే అనావృష్టి లేకుంటే అతివృష్టి ఏర్పడుతుంది. రాష్ట్రంలో గత రెండు నెలలుగా బీర్ల ఉత్పత్తి, వినియోగం మధ్య సమతూకం లేక పోవడం వల్ల పెద్ద ఎత్తున బీర్ల కొరత ఏర్పడింది. వేసవిలో ప్రతి రోజు రాష్ట్రంలో 2.40 లక్షలు, అన్ సీజన్‌లో 1.20 లక్షల బీర్లు అమ్ముడవుతాయి. యనైటెడ్ బ్రీవరీస్ లిమిటెడ్ గోల్కొండ, యనైటెడ్ బ్రెవరీస్ లిమిటెడ్ వైజాగ్, ఏబీ ఎన్‌బేవ్ చార్మినార్ బ్రీవరీస్, ఏబీ ఎన్‌బేవ్ క్రౌన్‌బీర్ ఇండియా లిమిటెడ్, కార్ల్స్‌బర్గ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, లీల సోన్స్ అనే వరు కంపెనీలు హైదరాబాద్ సమీపంలోని సంగారెడ్డి జిల్లాలో ప్రముఖ బీర్ బ్రాండ్లను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ఆరు కంపెనీలకు నెలకు 70.5 లక్షల కేసుల బీర్లను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉండగా, గత ఐదు నెలలుగా సగటున కేవలం 39.06 లక్షల కేసులను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి. మార్కెట్లో బీర్లకు డిమాండ్ ఉన్నా ఉత్పత్తి తగ్గడానికి సర్కార్ చర్యలే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా సీజన్‌కు అనుగుణంగా ఆబ్కారీ శాఖ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలం, చలికాలంలో రోజుకు ఒక షిఫ్టు చొప్పున, వేసవి ప్రారంభమైతే రెండు, డిమాండ్‌ను బట్టి మూడో షిఫ్టుకు అనుమతివ్వాలి. కొన్నేండ్లుగా రాష్ట్రంలో ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు. దీంతో బీర్ల తయారీ నిరంతరంగా సాగుతున్నది. కాని ఈసారి ఎక్సైజ్ శాఖ రెండు షిఫ్టులకే అనుమతివ్వడంతో డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసం భారీగా పెరిగింది. రెండు షిఫ్టుల్లో జరుగుతున్న బీర్ల ఉత్పత్తిని మూడు షిఫ్టుల్లో జరిగేలా చూసుకోవాలి. కానీ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ఈ ఏడాది కావాలనే అలాంటి ప్రయత్నం చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్న కంపెనీలకు మూడో షిఫ్టునకు అనుమతివ్వకుండా కొత్త బ్రాండ్లను మార్కెట్లో ప్రవేశ పెట్టడంపై దుమారం చెలరేగుతోంది. ఒక్క సోమ డిస్టలరీస్‌కే కాక మరికొన్ని కొత్త బ్రాండ్లకూ అనుమతిచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఐదు నెలల పాటు కృత్రిమ కొరత సృష్టించి కొత్త బ్రాండ్లకు అనుమతులివ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

రోడ్డున పడ్డ 1,402 మంది కార్మికులు

ప్రభుత్వ చర్యల వల్ల బీర్ల కంపెనీల్లో పని చేసే 1,400 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. రాష్ట్రంలో ఆరు బీర్ల కంపెనీల్లో (పర్మినెంట్, కాంట్రాక్ట్ ) 3,937 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. సర్కార్ తీరు వల్ల 1,402 మంది ఉద్యోగులను ఆయా కంపెనీలు తొలగించాయి. గత ఐదు నెలలగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా కంపెనీలు తమంతట తామే ఉత్పత్తిని తగ్గించేలా వారిని పలు రకాలుగా ఇబ్బందులు పెడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023 అక్టోబర్ నుంచి బీర్ల కంపెనీలకు చెల్లించాల్సిన రూ.1,265 కోట్లను కాంగ్రెస్ సర్కార్ ఇప్పటి వరకు విడుదల చేయలేదు. అలాగే 2018 నుంచి రెండు సార్లు బీర్ల ధరలను పెంచినా, కంపెనీలకు మాత్రం నయా పైసా పెంచలేదు.. 2014లో రూ.2.50 కోట్లున్న లైసెన్స్ ఫీజు ప్రస్తుతం రూ. 7.5 కోట్లకు సర్కార్ పెంచింది. ఫలితంగా కంపెనీలు నిర్వహణ ఖర్చులను భరించలేక తమ ఉత్పత్తిని తగ్గించుకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికులు ఉపాధి కోల్పోతున్నారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన మరిన్ని కంపెనీలు ప్రవేశిస్తే వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతారనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది.

ఉత్పత్తి పెంచేందుకు సర్కార్ చర్యలు చేపట్టాలి చుక్క రాములు, రాష్ట్ర అధ్యక్షులు, సీఐటీయూ

డిమాండ్‌కు తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. సర్కార్ అనుసరిస్తున్న తీరు వల్ల బీర్ల కంపెనీలు ఉత్పత్తిని తగ్గించుకోవడంతో 1,400 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. 2023 నుంచి బీర్ల కంపెనీలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. పెంచిన బీర్ల ధరల సగటుకు అనుగుణంగా కంపెనీలకు చెల్లించాల్సిన రేట్లను సవరించాలి. కంపెనీలకు పెంచిన లైసెన్స్ ఫీజును తగ్గించాలి. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెండు షిఫ్టుల్లో జరుగుతున్న బీర్ల ఉత్పత్తిని మూడు షిఫ్టుల్లో జరిగేలా తెలంగాణ బ్రెవరేజ్ కార్పొరేషన్ చర్యలు చేపట్టాలి. అలా కాకుండా ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతులిస్తే స్థానికులు ఉపాధి కోల్పోతారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులను ఆదుకోవాలి.

## రోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/

చౌటుప్పల్చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మార్కండేయ గుడి నుంచివలిగొండ ఎక్స్ రోడ్ వరకు నిర్మిస్తున్నటువంటి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించినమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజురోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి పైపు లైన్లను సరి చేసి ప్రజలకు అనుగుణంగా రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బొడిగె బాలక్రిష్ణ,ముత్యాల భూపాల్ రెడ్డి,సాక్షి విలేకరి హనుమంత్, దేపరాజు, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు, సిబ్బంది నిర్లక్ష్యంతోఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 30

జిన్నారం మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంకులో, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులకు, సరైన సేవలు అందించడం లేదని, ఖాతాదారులు వాపోతున్నారు, బ్యాంకు పనుల కోసం వెళితే ఖాతాలో డబ్బులు చూడమని చెప్పితే చూడలేకపోతున్నారు, అక్కడ కౌంట ర్లో అడగండి ఇక్కడ కౌంట ర్లో అడగండి అని, చెప్పుకొస్తున్నారు, తీరా చూస్తే అది ప్రింటర్ రావడంలేదని చెప్పుకోస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి బ్యాంకు నమ్ముకుని వచ్చిన ఖాతాదారులకు నిరాశ మిగులుస్తున్నారు ఎప్పుడు చూసినా ఇదే పరిస్థితి అని ఏమైనా మాట్లాడితే ఖాతాదారులపై విరుచుకుపడుతున్నారని అంటున్నారు. ఎప్పుడు వచ్చిన పనులు కావాలంటే గంటలకు కొద్ది సమయం పడుతుందని, ఒక్కొక్క రోజు కూడా పడి కాపులు కాస్తున్నామని పేర్కొన్నారు. అసలు ఖాతాదారులతో విలువలేకుండా, మర్యాదలు లేకుండా మాట్లాడుతున్నారని, ఖాతాదారులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం. ఉన్నత అధికారులు ఇలాంటి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము..

## వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులు...

సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన రూరల్ ఏఈ నాగేశ్వరరావు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర మండల పరిధిలోని సిద్ధినేనిగూడెం గ్రామ ప్రజలు వినతి మేరకు గ్రామలలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను 25కేవీ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి సమస్యను గంటల వ్యవధిలో పరిష్కరించన విద్యుత్ శాఖ అధికారులు సీనియర్ లైన్మెన్ పరిమి సత్యనారాయణ, జూనియర్ లైన్మెన్ ఊట్కూరు నాగరాజు జ్వాలా కృష్ణ ఎస్ కె బాబు సాహెబ్ ఎన్ మణికంఠకు గ్రామంలో ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ వాస్తవ్యులు రిటైర్డ్ టీ ఎస్ ఆర్ టీ సి కండక్టర్ నీలం భారతమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా కుమారుడు నీలం రమేష్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. నీలం భారతమ్మ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆమె లేని లోటు తీర్చాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము. నీలం రమేష్ బాబు అమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# ఐక్యత పోరాటం తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

–సిఐటియు మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతంలో షాపూర్ నగర్ రైతు బజార్ ముందు సిఐటియు జండాను మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆవిష్కరించి మాట్లాడుతూ 1970 మే 30వ తారీఖున భారతదేశంలో ఐక్యత పోరాటం అనే నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు దేశంలో ఉన్నటువంటి అన్ని రకాల అన్ని రంగాల కార్మికుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం పోరాటం చేస్తూ పాలక ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశంలో ఉన్న వివిధ కార్మిక సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తూ పని గంటల అమలు కోసం కనీస వేతనాలు ఇవ్వాలని ఇఎస్ఐ పిఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తూ దేశంలో ఉన్న 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించి సమగ్ర చట్టం చేయాలని 60 సంవత్సరాలు పైబడిన అసంఘటితరంగ కార్మికులకు కనీసం 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని పోరాటాలు నిర్వహిస్తూ. రాష్ట్రవ్యాప్త రంగాల్లో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేసి పర్మినెంట్ చేయాలని ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసిన పాలిస్తున్న ప్రభుత్వాలు ఏళ్లు గడిచినా కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని పాలక ప్రభుత్వాలలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కండువా జెండా మారుతుంది తప్ప పరిపాలనలో వాళ్లే భాగస్వామ్యం అవుతున్నారని కార్మికుల పేదల ఓట్లతో గెలిచి యజమానులకు పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారే తప్ప పేదలకు కార్మికులకు ఏళ్లు గడిచిన ఏమి ఒరగడం లేదని హక్కులను కాలరాసి కార్మికులను కట్టు బానిసల్లాగా మార్చే ప్రక్రియ ప్రారంభమైందని కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం, పసుల అంజయ్య, బి సత్యం, కరుణాకర్, కే శీను, మల్లారెడ్డి,బీరయ్య, తిమ్మప్ప,నర్సింలు, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు కమిటీ సభ్యులకు రివార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇటీవల జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయిన ఏటూర్ నాగారం-మహాదేవపూర్ ఏరియా కమిటీ సభ్యుడైన కోవాసి గంగా, మహేష్, జనార్ధన్ అతడి భార్య సోడి ఉంగి ఝాన్సీ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ చేతుల మీదుగా అందజేశారు. వీరిద్దరూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో ఏరియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రూపాయల రివార్డును ప్రకటించడం జరిగింది. ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వీరిద్దరికీ ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అందజేశారు. జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేసే చాలా మంది సభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పరిశ్రమల ముందు మరియు కార్యాలయాల ముందు జండా ఆవిష్కరణలు పండుగ వాతావరణంలో చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు పనులకు వెళ్లకుండా భోజనాలు ఏర్పాటు చేసుకొని ఒక దగ్గర కూర్చుని సమావేశాలు చేసుకున్నారు ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ భారతదేశంలో 1970లో మే 30వ తేదీ నాడు కలకత్తాలో సిఐటి యు ఏర్పడ్డది. ఆనాటి నుండి ఈనాటి వరకు మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ కార్మికుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తూ ఉన్నది 10 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలతో పాటు కార్మిక చట్టాలు కుదింపు రైతు వ్యతిరేక చట్టాల కోసం కరెంటు చట్టాన్ని కుదింపు చేసే సందర్భంలో కార్మిక కర్షక వర్గానికి పెద్దన్న పాత్ర పోషించి ముందుకు సాగినటువంటి ఘనత సిఐటియుకు దక్కింది అదేవిధంగా పేదల హక్కులు ఎక్కడైతే హరింప చేస్తున్నారో అక్కడ ఎంత పెద్ద పోరాటానికైనా నడుము బిగించి ముందుకు సాగుతుందని సిఐటియు లో ఉన్న సభ్యులు రాబోయే కాలంలో తమ హక్కుల కోసం పేదల హక్కుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి మన హక్కుల్ని మనం సాధించాలని స్వాతంత్రం రాకముందు తెచ్చుకున్నటువంటి చట్టాలను కేంద్ర ప్రభుత్వం హరింప చేసి 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చిందని ఏనాటికైనా 1038 సంవత్సరాల కింద పోరాటం చేసినటువంటి మా చట్టాలను మేము మళ్లీ తిరిగి తెచ్చుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ బత్తుల దాసు గోష్క కరుణాకర్ బొడ్డు రాజు జొన్న కంటి దేవయ్య ఎండి ఖయ్యూం అంతటి అశోక్ ఏం రమేష్ కార్తీక్ గువ్వల చంద్రయ్య పల్చుముత్తరయ్య కొంతం శ్రీనివాస్ రెడ్డి పడమటి కృష్ణారెడ్డి ఎండి ఖాసీం యాదయ్య శ్రీశైలం నరసింహ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్

# మండల అధ్యక్షులుగా గట్టు సుధాకర్ నియామకం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలలో పాల్గొని తెలంగాణ సాదనే లక్ష్యంగా పనిచేసిన తెలంగాన ఉద్యమ కారుడు గట్టు.సుధాకర్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా గట్టు సుధాకర్ ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా గట్టు.సుధాకర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు చీమ.శ్రీనివాస్,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యంవంతం చేసి,అనేక తెలంగాణ ఉద్యమ పోరాటాలు చేసి నష్టపోయిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేయాలని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బాబు. లింగం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఒలంపిక్ సంఘం
# ఎన్నికల బరిలో జూడో జిల్లా సంఘం కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

తెలంగాణ ఒలంపిక్ సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 25న విడుదలైంది. నామినేషన్‌ల ప్రక్రియ బుధవారంతో ముగియగా పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తెలంగాణ ఒలంపిక్ సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు వేశారు. ఈ మేరకు ఆయన బుధవారం హైదరాబాదులోని ఒలంపిక్ భవన్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ జడ్జి సి ప్రవీణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో క్రీడారంగా అభివృద్ధికి తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఉన్నారు. కాగా మహేందర్ నామీనేషన్ దాఖలు చేయడం పట్ల సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అంతటి శంకరయ్య, పెద్దపల్లి జిల్లాల జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ కుమార్, స్పోర్ట్స్ క్లబ్ భాద్యులు దూడం రమేశ్, గాజుల రాజమల్లు, పారుపెల్లి వెంకటఉమాపతి, ముస్తాఫా, దాసరి రమేశ్, పారుపెల్లి గుణపతి, బిట్ర శ్రీనివాస్, పులి రమేశ్, పాక మహేష్, భైరగోని రవీందర్ గౌడ్, ఎండీ యూనిష్ పాష, గెల్లు మధూకర్ యాదవ్, సుధాకర్, రాజ్ కుమార్, ప్రసాద్, సంపత్, సంతోష్ కుమార్, కామ శ్రీనివాస్,



పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిపిఎం

ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్//నల్గొండ జిల్లా//నాగార్జునసాగర్ నియోజకవర్గం//

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిపిఎం సిఐటి నాయకులు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్యలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, చాలిచాలని జీతాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని, ఇచ్చే నామమాత్ర పు జీతాన్ని కూడా సక్రమంగా ప్రతినెలా ఇవ్వడం లేదని వారు అన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా,వీధిలైట్లు,పన్నుల వసూలు,డంపింగ్ యార్డ్ తదితరుల పనులు నిర్వహిస్తూ,వీధుల్లో అశుద్ధాలను తొలగిస్తూ శుభ్రంగా చేస్తున్నప్పటికీ కార్మికులకు ఆరోగ్య రక్షణకు ఎటువంటి సేఫ్టీలు లేవని వారన్నారు. కార్మికులకు కావలసిన బట్టలు చెప్పులు సబ్బులు,నూనెలను ఇవ్వాలని,పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల అధికారుల కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, గత ప్రభుత్వం కార్మికులకు ఇస్తానన్న ఇన్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా,కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం,అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామని,విధానాన్ని రద్దు చేస్తూ కనీస వేతనం అమలు చేస్తామన్న హామీలను ఇచ్చి మోసం



చేసిందని,నూతన ప్రభుత్వం ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,పారుశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు క్రాంతి,వెంకటమ్మ,రాములు, లతీఫ్,సైదమ్మ, మల్లమ్మతదితరులు పాల్గొన్నారు.

## దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ కార్యక్రమం విజయవంతం



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో రెండు నెలలపాటు రాగిజావా కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన దాతృత ఫౌండేషన్ నల్గొండ ప్రెసిడెంట్ కంసాని వెంకటరెడ్డి, మారుపాక మల్లికార్జున్ గౌడ్ (గాయత్రి ట్రావెల్స్), వడ్డే సతీష్ రెడ్డి (బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్), చల్లమల్ల వెంకట్ రెడ్డి (బిజెపి అసెంబ్లీ కన్వీనర్), అనుముల ప్రశాంత్,ఐతగోని సతీష్,మారోజు సుబ్రహ్మణ్యం,చిట్టిమల్ల శివ,కిరణ్,అనిల్,నామ శివ,యజాజ్,రాకేష్, మనోజ్,సైదులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## ఉమామహేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ రేసులో ఎం.వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలోని నల్లమల్ల కొండపై వెలసిన శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ రేసులో బల్మూర్ మండలంలోని రామాజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.వెంకటయ్య ఉన్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఆయన ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ 1995వ సంవత్సరంలో ఉమ్మడి రామాంజిపల్లి గ్రామపంచాయతీ పదో వార్డు నెంబర్ గా తర్వాత నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టరు వంశీకృష్ణ నమ్ముకుని



తన వంతుగా పార్టీకి సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం అచ్చంపేట వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉందని ఆయన అన్నారు. అచ్చంపేట వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ రేసులో తను కూడా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. తనకు చివరి అవకాశం కలిగించాలని ఎమ్మెల్యే డాక్టరు వంశీకృష్ణను కోరినట్లు ఆయన అన్నారు. తను కూడా పార్టీని,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను మూడు రంగుల జెండా గత 30 సంవత్సరాల నుంచి మోస్తున్న కాబట్టి నాకు వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కోరానని అయన అన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దిష్టిబొమ్మ దగ్ధం

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తక్షణమే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి**

**-వ్యాఖ్యానించిన మాటలను వెనక్కి తీసుకోవాలి**

**-స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్**

**ఫోటో రైటప్: దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న స్టూడెంట్ నాయకులు**

**వరంగల్, మే 30 (ప్రజా గొంతుక):**

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ.. బుధవారం గాంధీభవన్లో ప్రెస్ మీట్ పెట్టి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ ను గూండాలు గా తయారు చేస్తున్నాడని అనడంతో గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద కేఆర్ నాగరాజు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ చెప్పి వారు వ్యాఖ్యానించిన మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని, వరంగల్ జిల్లాలో అడుగడుగునా అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ గా తీర్చిదిద్దిన యువకులు ఎంతోమంది ప్రపంచనికే దిక్సూచిలా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాత్విక్, సాయి, రత్నాకర్, నరేష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ కోటా రాంబాబు కి రెండవ నామినేటెడ్ పోస్టుల లిస్టులో ప్రాధాన్యత కల్పించాలి

మేకల రమేష్...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించనున్న రెండవ నామినేటెడ్ పోస్టుల జాబితాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు, మధిర నియోజకవర్గం లో అత్యధిక ప్రజాదరణ కలిగిన నాయకులు కోటా రాంబాబు కి ప్రాధాన్యత, కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండల నాయకులు మేకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలు ఉండగా ఆ రెండిటిలో మాకు ప్రాధాన్యత లేదని కాబట్టి నామినేటర్ పోస్టుల్లో రాంబాబు కి అవకాశం కల్పించాలని పెద్దలు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకొని కోటా రాంబాబు కి నా మినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నామని మేకల రమేష్( గ్రామీణ వైద్యులు ) ఆశా భావం వ్యక్తం చేశారు..

## కారు బోల్తా తృట్టిలో తప్పిన ప్రమాదం ఐదుగురికి స్వల్ప గాయాలు

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం //



నల్గొండ జిల్లా అనుముల మండలం వెంకటాపురం సమీపమున సుమారు 11:30 గంటల సమయంలో అదుపుతప్పి కారు బోల్తా ... అందులో ప్రయాణిస్తున్న మహంకాళి హరినాథ్, గట్టు మాధురి,మహంకాళి విమలమ్మ ,హరిప్రియ మరియు వైష్ణవి ఐదుగురికి స్వల్ప గాయాలు భూదాన్ పోచంపల్లి నుండి ఇబ్రహీంపేట కు వస్తున్నారు వీరి మేనమామ,వందనపు ఈశ్వరయ్య మరియు వీరి తల్లి గత సంవత్సరం క్రితం ఒకేరోజు మరణించడం జరిగినది వీరి యొక్క సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తుండగా మార్గమధ్యలో జరిగిన ప్రమాదం. గుర్తుతెలియని వాహనం ఒకేసారి మీదికి రావడంతో దాన్ని తప్పించే మార్గంలో అదుపుతప్పి కారు బోల్తా కొట్టడం జరిగినది క్షతగాత్రులను తక్షణమే నల్లగొండ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగినది. వీరంతా ఒకే కుటుంబానికి వారుగా గుర్తించారు

## ఏడాదిగా జీతం కోసం ఎదురుచూపే..!

**- అందరి ఉద్యోగస్తుల వివరాల నమోదు చేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకే జీతం లేక తప్పని పస్తులు**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




ఉద్యోగస్తుల వివరాలు ఇతరత్రా వివరాలను కంప్యూటర్ లో నమోదు చేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఏడాది కాలంగా జీతం కోసం ఎదురుచూస్తున్నారు. నెలనెల జీతం పొందాల్సిన కాంట్రాక్టు ఉద్యోగులు ఏడాది కాలంగా జీతం అందక అప్పుల పాలవుతున్నారు. ఓవైపు నిత్యవసర ధరల పెరుగుదల కుటుంబాలు ఇతరత్రా ఇ.ఎం.ఐ కట్టలేక మనోవేదన గురవుతున్నారు. అయిన ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని డాటా ఎంట్రీ ఆపరేటర్లు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు నెల నెలకు సక్రమంగానే జీతం అందేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు జీతం సక్రమంగా అందడం లేదని మండిపడుతున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్, జిల్లా జనరల్ హాస్పిటల్స్ లలో సుమారు వందకు పైగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. మీరందరికి గత ప్రభుత్వ హయాంలో ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరో ఏడు నెలలుగా తమకు జీతం రాక అప్పుల ఊపులోకి చిక్కుకుంటున్నారని డేటా ఎంట్రీ ఆపరేటర్ కుటుంబ సభ్యులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## అయ్యప్ప టెంపుల్ హుండీ లూటీ చేసిన దొంగ అరెస్ట్



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి లోని ప్రముఖ ఆలయమైన అయ్యప్ప టెంపుల్ నందు గల ధర్మ హుండీ తాళమును ఎవరో గుర్తు తెలియని దొంగలు మంగళవారం రాత్రి సమయంలో పగలగొట్టి డబ్బులు ఎత్తుకొని వెళ్ళినారని ఆలయ చైర్మన్ అయినటువంటి మందల నరేందర్ రెడ్డి ఫిర్యాదు ఇవ్వడమైనది ఇట్టి దరఖాస్తుపై పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు కేసు నమోదు చేసి టెంపుల్ నందు మరియు పెద్దపల్లి ప్రధాన కూడళ్లలో గల సి సి - కెమెరాలను పరీక్షించి నిందితుడైన కంపెల శ్రీనివాస్ ను గుర్తించి గురువారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద పట్టుకోవడం జరిగింది మరియు నిందితుని వద్ద నుండి రూ!! 4370/- లను రికవరీ చేయనైనది.

నిందితుని పూర్వపరాలు%ు% నేరం చేసిన విధానం:

కంపెల శ్రీనివాస్ గతంలో ఇదే మాదిరిగా నెన్నల్ మరియు రెబ్బన లోని ఆలయాల్లో దొంగతనం చేయగా అతనిపై కేసులు నమోదు కావడం జరిగినది. మరియు రెబ్బెన కేసులో ఒక సంవత్సరం కాలం పాటు జైలు శిక్ష అనుభవించి గత ఐదు సంవత్సరాల నుండి పెద్దపల్లిలో గల తిలక్ నగర్ లో కిరాయికి ఉంటూ సెంట్రింగ్ పని చేస్తున్నాడు. కానీ తన జల్సాల కోసం మళ్లీ గుడిలో దొంగతనం చేయాలని నిర్ణయించుకుని మంగళవారం రాత్రి తన వెంట రాడ్ తీసుకొని, పెద్దపెల్లి అయ్యప్ప టెంపుల్ ప్రహరీ గోడ దూకి టెంపుల్ ముందు గల హుండీ తాళంను రాడ్ తో పగలగొట్టి దొంగతనానికి పాల్పడినాడు.

సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని 24 గంటల లోపల పట్టుకొన్న పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు, మల్లేశం మరియు సిబ్బందిని పెద్దపెల్లి ఏసీపీ, జి .కృష్ణ అభినందించినారు మరియు నిందితుడిని పట్టడంలో సి సి - కెమెరాల ఫుటేజ్ బీజం అని దాని ఆధారంగా నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని ఈ విధంగా పెద్దపల్లి పట్టణంలో సిసి-కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేర రహిత పట్టణంగా రూపొందాలని వారి ఆకాంక్షను తెలియజేయడం జరిగిందిఅని తెలిపారు.

## సర్జికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జూన్ 5,6వ తేదీలలో నిర్వహించే మెగా సర్జికల్ క్యాంపును బల్మూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో సర్జికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బల్మూరు మండలం ప్రజలతో పాటు నియోజవర్గంలో ఉన్న అన్ని మండలాల పరిధిలో ఉన్న ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వచ్చిన వారికి హాలో రకాల టెస్టులు నిర్వహించి అనంతరం అవసరం ఉన్నవారికి ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలియజేశారు. ఇలాంటి సర్జికల్ క్యాంపును గత పాలకులు ఎవరు కూడా ఇలాంటి మంచి పనులు పట్టించుకోలేదు అని అన్నారు.

## డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

**కందివనంలో విషాదం**

**మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు**



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఏం జరిగిందో తెలియదు కానీ ఓ డిగ్రీ విద్యార్థిని ఉరివేసుకొని మరణించింది. అయితే అది ఆత్మహత్య? లేక హత్య? అన్న కోణంలో పోలీసులు కూడా దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతానికి బాధితుల ఇచ్చిన ఫిర్యాదుతో షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో 306 సెక్షన్ కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్టు పోలీసులు పేర్కొంటున్నారు. సంఘటన వివరాల్లోకి వెళితే ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామంలో మానస అనే డిగ్రీ విద్యార్థిని నిన్న అనుమానాస్పద స్థితిలో మరణించింది. ఉరి వేసుకున్న పరిస్థితుల మధ్య మానస కనిపించడం అదే గ్రామానికి చెందిన సమీప బంధువు రాములు ఉరివేసుకున్న సమయంలో అక్కడే ఉండడం కుటుంబ సభ్యులకు అనుమానాలకు తావిచ్చింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నిలదీస్తే తనకు ఫోన్లు చేసే వాడినని చెప్పడంతో అనుమానం మరింత బలపడింది. రాములు.. మానసను రెండో వివాహం చేసుకునేందుకు వేధించడం పట్ల మానస తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పట్టణ సిఐ ప్రతాప్ లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## షాద్ నగర్ విజయ నగర్ కాలనీలో హెూండా షైన్ బైక్ చోరీ



**నిఘా నీడనుండి అర్ధరాత్రి బైక్ ను అపహరించిన దొంగ**

**షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి**

నిఘా నీడలో పార్కింగ్ చేసిన వాహనాలను సైతం కొందరు దొంగలు వాటిని అపహరించుకుపోతున్నారని వాహనదారులు వాపోతున్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి విజయ నగర్ కాలనీలోని హెూండా షైన్ ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. బాధితుడు రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం విజయనగర్ కాలనీలోని అక్షయ కూరగాయల మార్కెట్ సమీపంలో అద్దెకు ఉన్న ఇంటి ఆవరణలో బుధవారం అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనం హెూండా షైన్ టీఎస్ 06ఇవై6380 పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు గురువారం పార్కింగ్ చేసిన స్థలంలో బైక్ కనిపించకపోవడంతో అపహరణ గురైందని గ్రహించి, సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించగా ఒకటిన్నర గంట ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు బైకు అపహరించినట్లు సిసి ఫుటేజ్ లో నిక్షిప్తమై ఉన్నాయి. దీంతో వాహనదారుడు రాజేందర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బైక్ ఆచూకీ ఎవరికైనా లభిస్తే తమ నెంబర్ o919951673979 ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సిఐటియు 54వ ఆవిర్భవ దినోత్సవం

**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:**

**- కార్మికులకు కనీస వేతనం 26.000 ఇవ్వాలని సిఐటియు డిమాండ్**

**-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్**




వీణవంక మండలం ఎల్బక గ్రామంలో హమాలీ వర్కర్స్ యూనియన్,ఉపాధి హామీ పథకం కార్మికులు సిఐటియు 54వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి, రివిజనిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా ఐక్యతా పోరాటం నినాదంగా 1970లో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు, సార్వత్రిక సమ్మెలు చేసిందన్నారు. జాతీయోద్యమ కాలం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరణలు చేస్తూ నాలుగు లేబర్ కొడులను మోడీ సర్కార్ తీసుకొచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నిరంతరం పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలకు భిన్నంగా ఏమీ లేదన్నారు. 15 సంవత్సరాలుగా సవరణకులకు నోచుకోని 73 షెడ్యూల్ పరిశ్రమల వేతనాల సవరణకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఈ ప్రభుత్వం ఇచ్చింది.కానీ వేతనం ఏమాత్రం పెంచకుండా బేసిక్, డిఏ కలిపి ఎంత అవుతుందో అంతే ఇచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. కష్టపడి పనిచేసే శ్రామికులకు ఇవ్వవలసిన దగ్గర సరియైన వేతనాలు ఇవ్వకుండా, అందుకు కావలసిన జీవోలు సవరణ చేయకుండా పేదలకు ఏదో సంక్షేమం చేస్తున్నట్టు పాలక పార్టీలు ఫోజులు పెడుతుంటాయి.ఆ సంక్షేమ పథకాలు కూడా ఉపయోగపడేది పరోక్షంగా యజమానులకే అని అన్నారు. కార్మిక వర్గ ఐక్యత, పోరాటల ద్వారానే అనేక సమస్యలు పరిష్కరించమని, విజయాలు సాధించామని రాబోయే కాలంలో కూడా కార్మిక వర్గం కులాలు, మతాలు, ప్రాంతాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లెపు సంపత్ రెడ్డి. బండి ఐలయ్య. అరుకాల సదయ్య. నల్లగోని తిరుపతి.. తెడ్ల కుమార్. పిల్లి అంజి.మడికొండ. అరుకల కొమురక్క. నల్లగొని ప్రేమల. నల్లగొని కవిత కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా స్పీడ్ బ్రేకర్లే పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు

**ప్రమాదాలకు నిలవుగా మారిన మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి.**

**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు**



గుంటను తప్పించబోయి ప్రమాదానికి గురై మృత్యువాత పడిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్.

ఏళ్ల తరబడి సమస్య ఉన్నా కనీస మరమ్మతులకు పూనుకోని అధికార యంత్రాంగం.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తక్షణమే స్పందించాలని కోరుతున్న పట్టణ ప్రజలు.

మధిర పట్టణం నడిబొడ్డులో ఉన్న రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండుగా విడదీస్తున్న క్రమంలో దీనిపై అనుసంధానంగా వాహనాల రాకపోకలను కొనసాగించేందుకు ఏర్పాటుచేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత కొంతకాలం వరకు ప్రజలకు సేవనందించింది. గడిచిన పదేళ్ల కాలంగా ఈ బ్రిడ్జిపై ఉన్న స్లాబుల జాయింట్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన రబ్బరు జాయింట్ సీళ్ళు కొన్ని ప్రాంతాల్లో పనికిరాకుండా పోగా మరికొన్ని ప్రాంతాల్లో లేకుండా ఉండడంతో పిల్లలకు పిల్లలకు మధ్య వేసిన స్లాబుల మధ్య గాడీలు కాలువ లాగా ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఈ సమస్యపై పదేళ్ల కాలంగా మధిర లో ఉన్న ఆర్ అండ్ బి అధికారులు నిత్యం చూస్తున్నప్పటికీ వారి వాహనాలు ఇదే రహదారిపై రాకపోకలు సాగుస్తున్నప్పటికీ వీటి మరమ్మత్తులకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ యంత్రాంగం విధి నిర్వహణలో వ్యవహరిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా మారింది. నిత్యం వందలాదిగా ప్రయాణం సాగించే భారీ వాహనాలతో పాటు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు ఇతర ప్రయాణ సంబంధ వాహనాలు ఈ రహదారిపై బ్రిడ్జి మీదుగా వెళుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతుండడం గమనార్హం. గుంటలు ఏర్పడిన ప్రాంతాలలో వాహనాలను తప్పించబోయి ఎదురుగా వచ్చే వాహనాల ను ఢీ కొట్టి మృత్యువాత పడిన వారితోపాటు క్షేత్రగాత్రులైన వారి సంఖ్య పదేళ్ల కాలంలో వందల్లో ఉందంటే అతిశయోక్తి కాదేమో. నిన్న రాత్రి మధిర ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న ఎర్రుపాలెం మండలం బనగాల్లపాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి కూడా ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో సదరు డ్రైవరు తన ద్విచక్ర వాహనాన్ని ముందుకు తోలుతున్న క్రమంలో గుంటగా ఏర్పడిన ప్రాంతం నుండి తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఇదిలా ఉండగా మధిర పట్టణ%శీ% మున్సిపాలిటీలోని ప్రజలకు ఎన్నికల హామీగా మారిన ఈ రహదారి మరమ్మత్తులు ఆరోబిపై ఏర్పడిన స్పీడ్ బ్రేకర్ల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్పై స్థానికంగా ఉన్న అధికారులు సమస్యపై దృష్టిసారించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదనతో కూడిన విమర్శలు చేస్తున్నారు. గడచిన పదేళ్ల కాలంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు నిత్యం పట్టణ ప్రజలతో పాటు మధిర ప్రాంతం మీదుగా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై కనీసం దృష్టి సారించకపోవడం వారి విజ్ఞతకు పాలనదక్షతకు నిదర్శనం అంటూ విమర్శలను ఎక్కు పెట్టడం గమనార్హం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మధిర మున్సిపాలిటీ లో డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారగా, అంతర్గత రహదారులు పరిస్థితి కూడా ఎందుకు భిన్నంగా లేకపోవడం గమనించాల్సిన విషయం. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికార యంత్రం యంత్రాంగం స్పందించి ఆరోబిపై నెలకొన్న సమస్యను పరిష్కరించే దిశగా తక్షణ మరమ్మత్తులు నిర్వహించాలని, ప్రధాన రహదారిపై వాహనదారులను అలర్ట్ చేసే దిశగా ఏర్పాటు చేయాల్సిన హెచ్చరికల బోర్డులను ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. అద్దె బస్సు డ్రైవర్ రాజశేఖర్ మృతి ఆ మధ్యతరగతి కుటుంబానికి తీరని లోటు విషాదాన్ని మిగిల్చిన దురదృష్టకర పరిస్థితి మరికొందరి కుటుంబాలకు రాకుండా నిలువరించే దిశగా తక్షణ మరమ్మత్తు చర్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపాలని మధిర పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుంది, జడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్

**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:**



జమ్మికుంట పట్టణంలోని జెడ్పిటిసి కార్యాలయంలో పత్రిక సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక కొనసాగుతుందని, జమ్మికుంట జడ్పిటిసి,డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎంతగానో మేలు చేసిందని భావించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన మొండి చేయి చూసిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూపొందించిన. ఏఒక్క అంశం కార్యచరణ దాల్చలేదని వారు గుర్తు చేశారు. కేవలం మహిళలకు ఉచిత బాసు ప్రయాణం తప్ప, మరి ఏదీ కూడా కార్యచరణ దాల్చలేదని వారు గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రోడ్డు రవాణాకు వాహనాలల సంబంధించిన టీఎస్ నుండి టీజీ మార్చడం తప్ప వారు చేసింది ఏది లేదని దీనివల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని వారి సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం తెలంగాణ అధికారం ముద్ర ఏర్పాటు చేసిన పది సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు కూడా దానిపైన అభ్యంతరం చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాజముద్రలో మార్పులు చేయడం ఒక సిగ్గుమాలిన చర్య అని వారు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేయడానికి ఇవి ఒక కారణాలుగా చూయించి సమయాన్ని వృధా చేయడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని వారు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎన్నికల కోడ్ అనంతరం ప్రజా సమస్యల పైన నిరంతరం పాలన చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం వానకాల సీజన్ రాబోతున్న సందర్భంలో విత్తనాలు,ఎరువుల కొరత రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన కూడా తెలంగాణ ద్రోహులు చెప్పిన విధంగానే పనిచేస్తుందని వారి సందర్భంగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చి తుగ్లపాలన తలపిస్తుందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని వారు గుర్తు చేశారు.

### విద్యాసంస్థలు విద్య వ్యాపారం

# చేస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు

**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:**

**- ప్రైవేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి**

**- అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి**

**- ప్రైవేటు విద్యాసంస్థలను తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలాచుడాలి**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్

విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అన్నారు.

ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని అలాగే ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి (ఏఐఎస్ఎఫ్) పక్షాన డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడి అరికట్టే విధంగా ఫ్రీజర్ నియంతను చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ హాస్టళ్లు, యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరిగేల కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు,యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటిలు, ల్యాప్ టాప్స్, మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని, ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని , ప్రభుత్వం విద్యాశాఖ ఫీజులు నియంత్రణకి కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని లద్దునూరి విష్ణు డిమాండ్ చేశారు.

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఐటి %డ% భారీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు మాన్యశ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక స్పందన బ్లడ్ బ్యాంక్ లో 18 మంది దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభిమానులు రక్తదానం చేయగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు దిడి రాము , రావి కంటి రాజు, గూడెపు సారంగపాణి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.జమ్మికుంట కొండూరు కాంప్లెక్స్ లోని అనస్ బేకరీ వద్ద ముఖ్య అతిథులుగా దేశిని కోటి, బొంగోని వీరన్న , మహమ్మద్ రంజాన్, యాట్ల అశోక్, ఎండి సలీం, ముద్దమల్ల రవి, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తేలకుంట్ల ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి తనదైన శైలిలో మన బియ్యం పథకాన్ని 9 రకాల వస్తువులతో నాడు కాంగ్రెస్ గవర్నమెంట్ లో అందజేసిన మహానేత మాన్యశ్రీ దుద్దిల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేస్తూ



ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లపల్లి వినోద్, పార్లపల్లి నాగరాజు, మారుతి రెడ్డి, గడ్డం దీక్షిత్, దొడ్డి సదానందం, మొలుగూరి రమేష్, మైస సురేష్, పాతకాల అనిల్ , అజయ్ గౌడ్, రాజు, వాసాల సుధీర్, కుమార్ , అజయ్, సంజయ్ సాహు, సల్లు బాబా, సోలమన్ రాజ్, అనిల్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై చేసిన

# "అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.."

-దొరల పార్టీలో చేరి దళిత ప్రజా ప్రతినిధులను అవమానించడం సబబు కాదు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గొద్దు

-మారేపల్లి మనోజ్ కుమార్ తస్మాత్ జాగ్రత్త

-14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్

వరంగల్, మే 30 (ప్రజా గొంతుక):

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, స్వేరోస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. బహుజన నినాదంతో సబ్బండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ల దగ్గర భాంచన్ గిరి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనులను మోసం చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయనే భయంతో ముందస్తుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు. తన రాజకీయ స్వార్థం కోసం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజం కాదా.. అని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు. ఖబడ్దార్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల మీద పార్టీ అగ్రనాయకత్వం మీద కానీ పార్టీ మీద గాని ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన అసలు ఊరుకోబమని, తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పినా కూడా సిగ్గు రావటం లేదు. బహుజన వాదిని



అని చెప్పి దొర గడీలో బందీ అయిన నువ్వు ఇంకా మాట్లాడడం చాలా సిగ్గుచేటు తస్మాత్ జాగ్రత్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సభ ముఖంగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

## ఘనంగా అన్నప్రాసన్న వేడుక



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీ నందు దర్శి కయాన్- మరియమ్మ దంపతుల ప్రధమ కుమారుడు దర్శి ప్రశాంత్- కమాల్ బి ( కావ్య) దంపతుల గారాల పట్టి చిరంజీవి" దర్శి విహాన్ష్ కు స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ మేరుగు బెంజిమెన్ ఆధ్వర్యంలో ప్రార్థన పూర్వకంగా ఘనంగా అన్న ప్రాసన్న వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య- అమ్మమ్మ, మేనత్తలు- మామయ్యలు, మేనమామలు- అత్తయ్యలు, పెద్దనాన్నలు పెద్దమ్మలు మరియు స్థానిక సంఘస్తులు బంధుమిత్రులు పాల్గొని చిరంజీవి" విహాన్ష్ ను ఆశీర్వదించారు.



# జిల్లా అధికారుల పర్యవేక్షణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పలు ఇసుక ర్యాంపులలో జిల్లా అధికారులు తనిఖీలు జరిపారు వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం ముత్తారం మరియు సూరవేడు ఇసుక సొసైటీలను తనిఖీలు చేయడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా మండల రెవెన్యూ ఆఫీసర్ మరియు ఏడి మైన్స్ జువాలజీ ములుగు డిస్ట్రిక్ట్ టిఎస్ఎండిసి మరియు సీనియర్ నాయకులు ఇందులో పాల్గొన్నారు



## ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు కలవు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 30

బొంతపల్లి గ్రామ పెద్దలకు యువతకు యువజన సంఘాల నాయకులకు గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 01/06/2024 నాడు హనుమాన్ జయంతి సందర్భంగా బొంతపల్లి గ్రామ హనుమాన్ మందిరంలో ఉదయం 06:00 గంటల నుండి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు కలవు కావున బొంతపల్లి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.ముఖ్యమైన కార్యక్రమాలు.గణపతి పూజ పుణ్యా వచనము.మండప స్థితి ఆవాహిక దేవత పూజ.అభిషేకము సింధూర విలేఖనము ఆకు పూజ.




మన్యసూక్త హెూమము.సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

మధ్యాహ్నం 01:00గంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరుపబడును.

## ఎమ్మెల్యే కసిరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన అందుగుల కాంగ్రెస్ నాయకులు...



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

మాడ్గుల మండల పరిధిలోని అందుగుల గ్రామంలో అభయాంజనేయ స్వామి మరియు నాభిశిల బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాలు 01వ తేదీ నుండి2 వరకు జరిగే బ్రహ్మోత్సవాల వేడుకలో పాల్గొనాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందుగుల గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు, ఎంపీటీసీ గోపి నాయక్, వార్డు సభ్యులు రథంపల్లి రమేష్ ప్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, అందుగుల వెంకటయ్య, దామర్ల వెంకటయ్య, అందుగుల శ్రీరాములు, మల్లేష్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ యూనివర్సిటీకి ప్రైవేట్ సంస్థ కు ప్రభుత్వ భూమి కేటాయించొద్దు.




-మేడ్చల్ జిల్లా ఎస్ ఎఫ్ ఐ డిమాండ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం వివిధ సబ్ డివిజన్ లో ఉన్న 5.05 ఎకరాల భూమి కేఎల్ యూనివర్సిటీ 2014 నుండి 2018 మధ్య కాలంలో రైతుల వద్ద నుండి పట్టా భూములు కొనుగోలు చేసి యూనివర్సిటీ పేరు మీద మార్చుకుంటున్నది.

ఇట్టి స్థలం పక్కన ఉన్నటువంటి సర్వే నెంబర్ 354 లో 15.30 ఎకరాలు గల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని అడగడాన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ లు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కార్తీక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ..... గాజులరామారం గ్రామం సర్వే నెంబర్ 411,412,413, 427,428 వివిధ సబ్ డివిజన్ లో ఉన్న 5.05 ఎకరాల భూమి కేఎల్ యూనివర్సిటీ 2014 నుండి 2018 మధ్య కాలంలో రైతుల వద్ద నుండి పట్టా భూములు కొనుగోలు చేసి యూనివర్సిటీ పేరు మీద మార్చుకుంటున్నది. ఇట్టి స్థలం పక్కన ఉన్నటువంటి సర్వే నెంబర్ 354 లో 15.30 ఎకరాలు గల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని కోర్టుకి వెళ్లడం, అట్టి ప్రభుత్వ భూమిని ఎమ్మార్వో రెవెన్యూ ఉన్నతాధికారులు భూమి మార్పిడికి సిద్ధమైనట్టు తెలుస్తుందని ఇట్టి ప్రభుత్వ భూమి దుండిగల్ గండి మైసమ్మ నుండి మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నది. కోట్ల రూపాయలో దాని ధర ఉన్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అత్యుత్సహంతో ప్రయివేట్ కేఎల్ యూనివర్సిటీకి భూమి మార్పిడి ప్రక్రియ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్టు అనిపిస్తున్నది, ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని భూమి మార్పిడి ప్రక్రియను ఆపేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి, నిఖిల్, సిద్ధార్థ్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన ప్రజలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ముందుకు సాగుతున్నారు.

గురువారం గాజులరామారం లోని తన కార్యాలయం వద్ద పలు బస్తీలకు చెందిన నాయకులు ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. పలువురు అభిమానులు పలు ఆహ్వాన పత్రికలు అందచేశారు.

## హనుమాన్ గుడిలో యజ్ఞ హెూమాలు పాల్గొన్న సామాజికవేత్త, స్వామి శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



కొన్నే గ్రామంలో హనుమాన్ గుడిలో హనుమాన్ భక్తులు యజ్ఞ

కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మృత్యుంజయ హెూమం విగ్నేశ్వర హెూమం మరియు హనుమాన్ హెూమం జరిపించడం జరిగింది మరియు స్వామివారికి చందనాభిషేకం వేయడం జరిగింది ఈ కార్యక్రమాలలో శివకుమార్ గౌడ్, స్వామి శ్రీనివాస్ స్వామి శంకరయ్య స్వామి బాలరాజ్ స్వామి శివ స్వామి మహేందర్ స్వామి భద్రయ్య స్వామి శ్రీకాంత్ స్వామి అభినయ్ పులి రాజ స్వామి వనపర్తి స్వామి సుధాకర్ భాస్కర్ మరియు హనుమాన్ మాల స్వాములందరూ పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి జాతం మహెూత్సవంలో వాకిటి సునీత లక్ష్మారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 30

హత్నూర మండలం ముచ్చర్ల గ్రామం లో ప్రతియేటా నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి జాతర మహెూత్సవం లో పాల్గొని విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ఈ సంవత్సర కాలంపాటు వర్షం సంవృద్ధిగా పడి వ్యవసాయం పాడి పశువులు ప్రజలు సుఖ శాంతులతోఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూ గుతూ వుండాలనికోరుకుంటున్నామన్నారు

అదేవిధంగా గ్రామస్తుల అభీష్టం మేరకు ముచ్చర్ల గ్రామం నుండి నస్తిపూర్ గ్రామం వరకు తారు రోడ్డు వేయమని కోరడం జరిగింది వారి కోరిక మేరకు ప్రత్యేక గ్రాంటు నుండి నిధులు విడుదలచేసి రోడ్డు యేయిస్తానని సునీతాలక్ష్మారెడ్డి గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత యాదగిరి ఎంపీపీ వావిలాల నర్సింలు, వైస్ ఎంపీపీ పండుగ రవి, నర్సాపూర్ మున్సిపల్ పట్టణ వైస్ చైర్మన్ నయీం ఉద్దీన్, సత్యం గౌడ్ ,తౌంట వెంకటేష్ ,రింగుల ప్రసాద్, ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు,మాజీ సర్పంచ్ రాంరెడ్డి, సుధాకర్ ,మాయిని శ్రీకాంత్, శివ శంకర రావు, యువ నాయకులు మాయిని వీరేందర్ , కిషోర్ , అజ్జు, తుడుం నరేందర్,నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సువార్త అభిషేక ఊజీవ సభ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమానూరు మండలం లో నేనున్నాను మినిస్ట్రీస్ వారు పాస్టర్:అభిషేక్ రాజు సువార్త అభిషేక ఉజీవ సభ ను తేదీ 29 మే 2024 బుధవారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుండి పాస్టర్ ఆంధ్రియ ను ఆహ్వానించడం జరిగింది ఆయన సువార్త ఉజ్జీవ సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమానికి నిడమనూరు మండలం, లో గల నేనున్నాను మినిస్ట్రీస్ సంఘస్తులు మరియు పరిసర ప్రాంత చర్చి పాస్టర్లు సంఘస్తులు పాల్గొని సత్తెనపల్లి నుండి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడిన పాస్టర్ ఆంధ్రియ సువార్త అభిషేక ఉజ్జీవ సభను ఉద్దేశించి మాట్లాడిన మాటలను అందరూ ఆలకించారు అనంతరం సభ ముగిసిన తర్వాత భోజనం చేసి వారి వారి ప్రాంతాలకు అందరూ చేరుకున్నారు

## ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గం.అనుముల మండలం,మదారి గూడెం గ్రామంలో

సీనియర్ క్రీడాకారుడు, ఆవుల చంద్రశేఖర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన

నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి

కబడ్డీ క్రీడా పోటీలను రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.

ఎమ్మెల్సీ మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలనీ క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో

అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, బూసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ సైదులు యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆవుల సైదులు యాదవ్, పేరూరు దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, మండల కో ఆప్షన్ షేక్ మున్నా, గ్రామపద్ద అధ్యక్షులు బొమ్ము సైదులు యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో నాణ్యమైన

# విత్తనాలను సబ్సిడీపై అందించాలి:యం గిరి.

జూన్ లోపే రైతు రుణమాఫీని అమలు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



బోనకల్ మండల తాసిల్దార్ కి మరియు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ ఓ కి మెమోరాండం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ ఈసారి ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ముందస్తుగానే ప్రారంభమైంది. ఇప్పటికే వర్షాలు పడటంతో రైతులు దుక్కులు తయారు చేసుకుని విత్తనాల వెతుకులాటలో పడ్డారు. లాబాపేక్షే లక్ష్యంగా పనిచేసే ప్రైవేట్ విత్తన సంస్థల ప్రచార ఉచ్చులో పడి వారి పుచ్చు విత్తనాలతో ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. నకిలీ విత్తనాల వలన పైర్లకు అనేక రకాల చీడపీడలు, కొత్త కొత్త వైరస్ లు సోకి పంట చేతికి రాని స్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కోలుకోకుండా నష్టపోయిన రైతులు ఆత్మహత్యల బారిన పడుతున్నారని . ప్రతి సంవత్సరం ఇదే తంతు రొటీన్ గా జరుగుతున్నా తగిన విత్తన ప్రణాళికను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించటంలో పాలకులు విఫలమవుతున్నారు. పైగా ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్న భారత విత్తనాభివృద్ధి సంస్థ (ఐ సి ఏ ఆర్)ను నిర్వీర్యపరిచి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం బలిపెట్టే చర్యలకు పూనుకున్నారు. ఫలితంగా విత్తన సరఫరాలో ప్రైవేటు కంపెనీలు ఆధిపత్యం సంపాదించి 70 శాతానికి పైగా విత్తనాలను వారే సరఫరా చేస్తున్న స్థితి ఏర్పడింది. రైతాంగం నష్టాల్లో కూరుకుపోవడానికి ఇది ప్రధాన కారణంగా పనిచేస్తున్నది. విత్తన రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే 75 శాతం సబ్సిడీపై సరఫరా చేయాలని దొడ్డు రకం వరికి కూడా బోనస్ డబ్బులు ఇవ్వాలనివారు అన్నారు జూన్ 15 లోపు రుణమాఫీ చేస్తే రైతన్నకు ఉపయోగకరంగా ఉంటుందని బోనకల్ మండలంలో అన్ని రకాల పంటలకు సరిపడిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని బ్లాక్ మార్కెట్ ని కృత్రిమ కొరతను సృష్టించే వారిపై పర్యవేక్షణ ఉండాలని అధికారులనుకోరుతున్నాం ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్,

బోనకల్, మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు జక్కా మోహన్ రావు పులుసు రవి సిహెచ్ వీరబాబు కే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేర విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని జిల్లా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ లిమిటెడ్ ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,,

వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో స్టాక్ పెట్టుకున్నమని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారుజిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారువానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 57 వేల ఎకరాలకు అవసరమైన 1,65,000 ప్యాకెట్స్ విత్తనాలకు ఇప్పటివరకు 71 వేల పత్తి ప్యాకెట్లు నిల్వ ఉంచడం జరిగిందని, అమ్మకాలకనుగుణంగా మిగతా ప్రత్తి ప్యాకెట్లు తెప్పించడం జరుగుతుందని అన్నారు ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుంది. జీలుగ విత్తనాలు జిల్లాకు 2717.5 క్వింటాళ్లు, జనుము 599.2 క్వింటాళ్లు సరఫరా అయినాయని, జీలుగ క్వింటాలు ధర 9300 కాగా, రూపాయలు 5580 రాయితీ తో, రైతు రూపాయలు 3720 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.జీలుగ 30 కిలోల బస్తాకు 60% రాయితీతో తీసివేస్తే రైతు రూపాయలు 1116 చెల్లించాల్సి ఉంటుందని, 30 కిలోలు రెండున్నర ఎకరాలకు విస్తీర్ణానికి సరిపోతుందని, జనుము క్వింటాల్ ధర రూపాయలు 9050 కాగా, 5430 రూపాయలు రాయితీతో, రైతు 3620 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. జనుము 40 కిలోల బస్తాకు 60% రాయితీతో రైతు 1448 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మే 30





చిన్నంబాయి మండలంలోజిల్లా కలెక్టర్ తేజస్ నందులల్ వెలటూర్, కొప్పునూర్, చిన్నమార్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మారమ్మత్తు పనులు పాఠశాలల పునః ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగా వంతం చేయాలని సూచించారు.పనుల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావివ్వకూడదని కలెక్టర్ మాట్లాడారు.అదేవిధంగా తాగునీటి వసతి,వంట గదులు, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, చిన్నంబావి తహసీల్దార్ ఎమ్ డి ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఏ ఇ మేహర్ తేజ,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గం లో

# మన అన్నదాత గా బుసిరెడ్డి పాండురంగారెడ్డి బిసిరెడ్డి పౌండషన్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి



నేనున్నానంటూభరోసాకల్పించడం..మనోధైర్యం. అండగా వుంటా.అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, మాడుగుల పల్లి మండలం,గజలాపురం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మాల కులస్తులు అయినటువంటి మీసాల లలితమ్మ వయస్సు 75సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు సైదులు గౌడ్ ద్వారా తెలియగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం గురువారం అనగా ఈరోజు భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది.

దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు "అహంబ్రహ్మాస్మి" భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రారంభానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పాఠశాల పున:ప్రారంభ సమయానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి విద్యార్థుల కోసం పాఠశాలను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో ఉన్న వసతులు వంటి అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బాలికలకు బాలురకు ప్రత్యేకంగా టాయిలెట్లు అవసరమైన మేర నిర్మించాలని, 10 మంది బాలికల ఒక టాయిలెట్ ఉండాలని, బాలుర కోసం అధికంగా యూరినల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

పాఠశాలలో అవసరమైన చిన్నచిన్న వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల వద్ద మొదటి దశ లో 25 వేల రూపాయల నగదు అందుబాటులో ఉంచిందని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా అత్యవసర నిధుల కింద అమ్మ ఆదర్శ కమిటీలు ఖర్చు చేయవచ్చని, సంబంధిత బిల్లులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న రిపేర్లు, తరగతి గదిలో అవసరమైన ట్యూబ్ లైట్ , ఫ్యాన్, ఇతర సామాగ్రిని ఎటువంటి అనుమతి లేకుండా అమ్మ ఆదర్శ కమిటీలు తమ వద్ద ఉన్న 25 వేల రూపాయలతో నేరుగా కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాలలో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించి అనుమతులు జారీ చేస్తే ప్రతిపాదనల్లో 25% మేర మొబలైజేషన్ అడ్వాన్స్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు

పాఠశాలలు పునఃప్రారంబించే సమయానికి ప్రతిపాదిత అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిచేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాబోయే విద్యా






సంవత్సరంలో విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు పాఠశాలల్లోనే టాయిలెట్లను, హ్యాండ్ వాష్ లను, పరిసరాలను నీరు నిలవకుండా పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలని, పాఠశాల సంబంధించిన గేట్ మరమ్మతులు, ఇతర పనులను చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ ఆర్.రవీందర్,జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, పాఠశాల హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఎంఈఓ సురేందర్, ఏపిఎం దివ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్వేత, క్లస్టర్ మెంబర్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్టేషన్ ఘనపూర్ కు మార్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా ను "తిరిగి జాఫర్ గడ్ కు తరలించాలి"

**-బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనజర్ కు వినతి సమర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

వరంగల్, మే 30 (ప్రజా గొంతుక):

బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనేజర్ రితీష్ కుమార్ ను కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వినతి పత్రం అందజేశారు. జాఫర్ గడ్ మండలంలోని బ్యాంక్ అఫ్ బరోడా బ్యాంక్ ను స్టేషన్ ఘనపూర్ కు మార్చారని తిరిగి బ్యాంక్ బరోడా బ్యాంక్ ను జఫర్ గడ్ మండలానికే మార్చాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బ్యాంక్ అఫ్ బరోడా జోనల్ మేనేజర్ రితీష్ కుమార్ ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్బీఐ అనుమతులు కూడా బ్యాంక్ ఆఫ్ బరోడా జఫర్గడ్ గ్రామం నుండి పని చేయాలని ఉన్నాయని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# త్వరితగతిన పాఠ్యపుస్తకాలను మండల పాయింట్లకు తరలించాలి.....

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పాఠ్యపుస్తకలను గోడౌన్ నుంచి త్వరితగతిన మండల పాయింట్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారుగురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాఠ్యపుస్తకాల గోడౌన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో చదివె విద్యార్థుల కోసం జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలను పరిశీలించారు

పాఠ్య పుస్తకాల గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రతి విద్యార్థికి పాఠశాల పున:ప్రారంభించే రోజు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, పాఠశాల ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలను త్వరితగతిన మండల పాయింట్లకు అందజెయాలనిమండల పాయింట్ల నుంచి ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా పక్కాకార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ హమాలీలతో కలిసి పాఠ్య పుస్తకాలను వాహనంలోకి ఎక్కించి, సజావుగా తరలించాలని అన్నారుఅదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 60 వేల పాఠశాల ఏకరూప దుస్తులు స్వశక్తి మహిళా సంఘాల చే తయారు చేయించి పంపిణీ చేయాలని, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి త్వరితగతిన డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్య బోధన అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య, ఉచితంగా స్కూల్ యూనిఫామ్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నామని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు







ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ రవీందర్, జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా. పి.ఎమ్ షేక్, ఎంఈఓ సురేందర్,హెడ్ మాస్టర్ ఎస్ పురుషోత్తం, పాఠశాల ఇంచార్జ్ బి.రామేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది..

**కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్**

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



పార్లమెంటు ఎన్నికలలో గెలిచి భారతదేశానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కుటుంబం మొదటి నుంచి దేశానికి ఎన్నో త్యాగాలు చేసిందని దేశం కోసం ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన యువనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నారని తెలిపారు. భారతదేశంలో పేద, మధ్యతరగతి రైతులు, మహిళలు, యువతీ, యువకుల సమస్యలు తెలుసుకోవడానికి భారత జోడోయాత్ర నిర్వహించి దేశమంతటా పాదయాత్ర చేసిన తొలి వ్యక్తి రాహుల్ గాంధీ అని తెలిపారు. నిరుపేదలకు రైతులకు నిరుద్యోగులకు న్యాయం జరగాలని భారత్ న్యాయ్ యాత్ర చేపట్టిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలోని రైతులందరికీ ఒకేసారి రుణమాఫీ చేస్తుందని ఆయన అన్నారు .ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీస్తామని అందుకే నోట్ల రద్దు కార్యక్రమం చేపట్టి దేశ ప్రజలకు ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం డబ్బులువేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్ల రుణమాఫీ చేస్తుంది కానీ రైతులకు మాత్రం రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం పైన ఆర్థిక భారం పేరుతో రైతులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఫలితాలు కేంద్రంలో కూడా పునరావృతం అవుతాయని ఇలాంటి ఫలితాలే రాహుల్ ని ప్రధానమంత్రిని చేసేందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

# రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్



ప్రజా గొంతుకమే 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి ఖరీఫ్ సీజన్లో ఏకకాలంలో రెండు లక్ష్యాల రూపాయిలు రుణమాఫీ చేయాలని,రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని ములకలపల్లి మండల తాసిల్దార్ కి మెమోరాణం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ అన్ని రకాల పంటల విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు రైతులందరికీ 50 శాతం సబ్సిడీ పై రైతులకు ఉచితంగా ఇవ్వాలి అని అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని,ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు కాలేదని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులందరికీ రెండు లక్షాల రూపాయలు.రుణమాఫీ చేసి కొత్త రుణాలు చిన్నా,సన్నకారు రైతులకు ఇచవ్వలని బ్యాంక్ రుణాలతో సంబంధం లేకుండా పంటల భీమాపతకాని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించలలి.అదేవిధంగా నకిలీ విత్తనాల వల్ల రైతులు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారనీ,కావునా నకిలీ వ్యాపారస్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు,అఖిలభారత ప్రగతిశీల రైతు ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి కొర్సా గణపతి నాయకులు ముడివి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేత..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- చిన్నతనం నుండి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు ఉపాధి కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు స్కూల్ యూనిఫాం కుట్టే సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్, మహిళలతో కలిసి ఏకరూప దుస్తులు కుట్టారు. ప్రస్తుతం సుందిళ్ళ గ్రామంలో స్వశక్తి సంఘాలకు 1728 మంది విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తుల కుట్టే ఆర్డర్ అందించామని, మొదటి జత దుస్తులు కుట్టడం పూర్తయిందని, ప్రస్తుతం రెండవ జత దుస్తుల కుట్టుడు పని జరుగుతుందని అధికారులు వివరించారు

ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి ఆర్డర్ స్వశక్తి మహిళా సంఘాలకే అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్డర్ల పైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను సైతం మహిళా సంఘాలు అన్వేషించాలని కలెక్టర్ సూచించారు

స్వశక్తి మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఆసక్తి గల వారికి బ్యూటిషన్ కోర్సులు నేర్పిస్తామని, అదే విధంగా కొన్ని మహిళా సంఘాలు కలిసి విజయ డైరీ తో ఒప్పందం చేసుకొని చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటున్నాయని, ఈ రకంగా వివిధ ఉపాధి అవకాశాలు మహిళా సంఘాలకు కల్పించేందుకు పూర్తి సహకారం అందజేస్తామని, అనంతరం మహిళా సంఘాల మహిళలను కలెక్టర్ సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,







డి.ఆర్.డి.ఓ. ఆర్ రవీందర్ పాఠశాల అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

